ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 77 | మంగళవారం 16 డిసెంబర్, 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati







## నైపుణ్యం పోర్టల్‌పై

# ఢిల్లీలో చర్చ

**ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్ ..**

**పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి**

**అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ..**



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 15 :**

ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు.(మిగతా 2లో)



**సిద్ధాంతం కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు**

# పొట్టి శ్రీరాములు

- అమరావతిలో పొట్టిశ్రీరాములు స్మృతి వనం..
- 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం ...
- అందుకోసం 68 ఎకరాల భూమిని కేటాయింపు..
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు..

**విజయవాడ, డిసెంబర్ 15 :**

రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు.తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం 2లో

## ప్రజా గళంగా మారిన

# ప్రజా ఉద్యమం

**కోటి సంతకాల ప్రతులతో భారీ ర్యాలీ..**

**జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హాజరైన వైసీపీ శ్రేణులు**



**పుట్టపర్తి, డిసెంబర్ 15 :**

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ చేబట్టిన కోటి సంతకాల కార్యక్రమం ప్రజా గళంగా మారిన ప్రజా ఉద్యమమని పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోటి సంతకాల ప్రతులను పార్టీ అధిష్టానానికి అందజేసే క్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యాలయం నుండి సూపర్ హాస్పిటల్ వరకు భారీ ర్యాలీ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు హాజరుకావడంతో రోడ్లు కిక్కిరిసాయి. ర్యాలీ అనంతరం మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సర్కార్ తీసుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.. ప్రజా పోరాటంగా మారిన తీరు యావత్ దేశాన్నే ఆశ్చర్యపరుస్తోందన్నారు. వైఎస్సార్సీపీ ఈ ఉద్యమాన్ని "ప్రజా గళం"గా అభివర్ణించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చన్నారు. అందుకు కారణం.. విద్యార్థులు, యువత, (మిగతా 2లో)

## తిరుమలలో పటిష్టంగా

# వైకుంఠ ద్వార దర్శనాలు

- గత అనుభవాల దృష్ట్యా విస్తృత ఏర్పాట్లు...
- మొదటి 3 రోజులు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు..
- నేటి పాలకమండలి సమావేశంలో 50 అంశాలపై చర్చ..
- టిటిడి ఛైర్మన్ నాయుడు.

**తిరుమల, డిసెంబర్ 15 :**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న




ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామ లింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన (మిగతా 2లో)

- మెడికల్ కాలేజీలపై దొంగ నాటకాలు..
- అసెంబ్లీలో చర్చకు రాకుండా సంతకాల సేకరణా...
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర ...

2లో




# కమీషన్లకై పీపీపీ విధానం

- పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ తెచ్చి అమ్మేసే ప్రయత్నం ...
- కోటి సంతకాలపై కూటమి విమర్శలు..
- వైసీపీ నిరసనలకు స్వచ్ఛందంగా ప్రజల మద్దతు..
- జగన్ 17 మెడికల్ కాలేజీలు తెస్తే ప్రైవేటు పరం చేసే ప్రయత్నం..
- మాజీ మంత్రి అంబటి

**గుంటూరు, డిసెంబర్ 15 :**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ ప్రజా ఉద్యమం తీరును అందరూ చూస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. గత 18 నెలల కాలంగా వైసీపీ అనేక ప్రజా ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందన్నారు.. తాజాగా వైసీపీ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో అంబటి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమిషన్ల కోసం పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ తెచ్చి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారు.. రాష్ట్రంలో కోటి సంతకాలను సేకరించాలని ప్రతీ ఒక్కరి దగ్గరకు వెళ్ళిందని విమర్శించారు.. నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు.. అక్కడ నుంచి కేంద్ర కార్యాలయం వరకు ప్రజల సంతకాలు వచ్చాయన్నారు.. ప్రతి జిల్లాలో వైసీపీ నిరసనలకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చారన్నారు.. రాష్ట్రంలో అన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీ ఉండకూడదని భర్తీ చేశారని తెలిపారు.. ఇవాళ జీరో వెకెన్సీ సిస్టమ్ లేదు.. మందులు లేవు.. ప్రజారోగ్యం, విద్య కోసం 17 మెడికల్ కాలేజీలు తెస్తే వాటిని ప్రైవేటీకరణ



చేయాలని చూస్తున్నారని ఆరోపించారు..ఈనెల 18న గవర్నర్ దగ్గరకు వెళ్ళి ఈ సంతకాల రూపంలో ఉన్న ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తామని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.. 'గతంలో మేం సెల్ఫ్ ఫైనాన్స్ సిస్టమ్ అంటేనే అలా కదరదన్న చంద్రబాబు ఇప్పుడు ఏకంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర చేస్తున్నారు.. ప్రైవేట్ వాళ్లకు ఇచ్చినా సిబ్బంది జీతాలు మాత్రం ప్రభుత్వం చెల్లిస్తుందట.. ఇది వారికి బొనాంజా ఇచ్చే స్కాం కాదా.. పేదవారి వైద్యాన్ని తాకట్టు పెట్టి కిక్ బ్యాగ్స్ తీసుకోవాలని చూస్తున్నారు.. 33 ఏళ్ల లీజు..(మిగతా 2లో)

## ఆధ్యాత్మికత ద్వారానే

# విశ్వ చైతన్యం సాధ్యం



- కన్హా శాంతివనం సందర్శించిన చంద్రబాబు..
- రెయిన్ ఫారెస్ట్..వృక్షశాస్త్ర పరిశోధనలపై ప్రశంసలు..
- పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతం..
- గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమిని, ప్రపంచ స్థాయి శిక్షణ కేంద్రం పరిశీలన..

**రంగారెడ్డి, డిసెంబర్ 15 :**

ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీవనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమిని, ప్రపంచ స్థాయిశిక్షణా కేంద్రాన్ని (మిగతా 2లో)

# పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు



(మొదటి పేజీ (తరువాయి)

ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు. ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2 ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో (రిసెప్షన్) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గళంలా మారిన ప్రజా ఉద్యమం



(మొదటి పేజీ (తరువాయి)

మేధావులు, వైద్య వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొనడమే నన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాలని వైఎస్ జగన్ మోహన్రెడ్డి సంకల్పించారన్నారు. అదే సమయంలో వైద్య విద్య అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నమూ చేశారన్నారు. తాను అధికారంలో ఉండగానే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించిన సంఘటనా చోటు చేసుకుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఆ క్రెడిట్ను నాశనం చేయాలని బలంగా నిర్ణయించిందన్నారు. స్వతహాగానే పెత్తందారుల సీఎం అయిన చంద్రబాబు పీపీపీ పేరిట లక్షల కోట్ల విలువైన ఆ ప్రభుత్వ ఆస్తిని ప్రైవేట్పరం చేసే ప్రయత్నాలు మొదలుపెట్టడం శోచనీయమన్నారు. ఈ క్రమంలోనే ఉద్దేశపూర్వకంగానే నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. దీంతో ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందన్నారు. ఆ వ్యతిరేకతను చూపించైనా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలని వైఎస్ జగన్ భావించి ఒక పోరాటం చేయాలని వైఎస్సార్సీపీ శ్రేణులకు పిలుపు ఇచ్చారన్నారు. ఇందులో భాగంగానే.. కోటి సంతకాల సేకరణ ఉద్యమం "రచ్చబండ" కార్యక్రమం నుంచి మొదలై నియోజకవర్గాలు నుంచి ఇవాళ జిల్లా కేంద్రాలు దాటిందన్నారు. ఆ ఉద్యమమే ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైనే సంతకాలు సేకరించి వాటిని ప్రత్యేక బాక్సుల్లో భద్రపరిచి తాడేపల్లిలోని ప్రధాన కార్యాలయానికి తరలించిందన్నారు. వీటిని రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్కు నివేదించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలన్నదే వైఎస్ జగన్ అభిమతమన్నారు.

అక్టోబర్లో వైఎస్సార్సీపీ "రచ్చబండ" పేరుతో ప్రజల మధ్యకు వెళ్లి సంతకాల సేకరణ ప్రారంభించింది. చంద్రబాబు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. విద్యార్థులు, యువత, మేధావులు, వైద్య వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు.

తుపాను ఆపలేకపోయింది!లక్ష్యం కోటి సంతకాలు. ఆ సమయంలోనే తుపాను, వర్షాలు వచ్చాయి. దీంతో ఈ కార్యక్రమం ఫ్లాప్ అవుతుందని కూటమి సర్కార్ సంతోషించిందన్నారు. కానీ, ప్రభుత్వ వ్యతిరేక ప్రజాభిప్రాయం సేకరణ ఏ దశలోనూ ఆగిపోలేదన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జనం సంతకాలు చేస్తూనే వచ్చారన్నారు. ఆపై ఈ ప్రజా ఉద్యమం నవంబర్ కొచ్చేసరికి నియోజకవర్గాల స్థాయికి చేరిందన్నారు.ప్రతి నియోజకవర్గంలోనూ సంతకాల సేకరణ ఉధృతంగా సాగడం గమనార్హమన్నారు.అటుపై సంతకాల బాక్సులు సేకరించి నియోజకవర్గాల నుంచి ర్యాలీగా జిల్లా కేంద్రాలకు తరలించారనీ, ఆ ర్యాలీలకు అనూహ స్పందన లభించిందన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి ఆ బాక్సులను భద్రంగా జిల్లా కేంద్రాల్లోని పార్టీ ఆఫీసులకు తరలించి, అక్కడి నుంచి ఇవాళ ర్యాలీగా తాడేపల్లికి తరలింపు కొనసాగిందన్నారు. వైఎస్సార్సీపీ చేపట్టిన ఈ ఉద్యమం తమ ఆరోగ్యం, విద్యా హక్కుల పరిరక్షణ కోసమని జనం అర్థం చేసుకున్నారనీ, అందుకే ర్యాలీలో పార్టీ శ్రేణులకు పోటీగా భారీ సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఈ భాగస్వామ్యం వల్లే ఇది ఒక విశాలమైన ఇప్పుడు ప్రజా ఉద్యమంగా నిలిచి ప్రజా దృష్టిని ఆకర్షించిన విషయాన్ని గుర్తించి కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్‌తో పాటు జిల్లాలోని నియోజకవర్గాల సమన్వయకర్తలు, మాజీ ఎమ్మెల్యేలైన తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, మక్బూల్‌బాషా, దీపిక, ఈరలక్కప్ప, పలువురు రాష్ట్ర నాయకులు పూల శ్రీనివాస్‌రెడ్డి, అడ్వకేట్ లోకేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాలర వెంకట రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, వజ్ర భాస్కర్‌రెడ్డి, పలు మండలాల కన్వీనర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైపుణ్యం పోర్టల్‌పై చర్చ



(మొదటి పేజీ (తరువాయి)

దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ౹తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు

# పొట్టి శ్రీరాములు



(మొదటి పేజీ (తరువాయి)

ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి అని చంద్రబాబు అన్నారు. ఇదిలావుంటే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

# మెడికల్ కాలేజీలపై దొంగనాటకాలు

## అసెంబ్లీలో చర్చికు రాకుండా సంతకాల సేకరణా

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



**అనకాపల్లి, డిసెంబర్ 15 :**

పేద వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీన్ని అడ్డుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అనకాపల్లిలోని తెదేపా పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల అంశంపై జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించేందుకు రమ్మంటే రాని ఆయన.. ఇప్పుడు కోటి సంతకాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో్ర పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టారని.. అక్కడ మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించిన జగన్.. ప్రతిపక్షంలోనూ అదే విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఆ ఆటలు సాగవన్నారు. ఈ సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు పీలా గోవింద సత్యనారాయణ, మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశం

**తిరుమల, డిసెంబర్ 15 :**

దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీకెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు.



తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ/ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ/సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశ్వ చైతన్యం సాధ్యం

(మొదటి పేజీ (తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# కమీషన్లకై పీపీపి విధానం

(మొదటి పేజీ (తరువాయి)

పొడిగించుకునే అవకాశం.. ఐదేళ్ల పాటు 1000 కోట్లు వ్యయం చేస్తే పేదవారికి ఉపయోగపడతాయి.. ప్రతి దశలో ప్రైవేటీకరణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూశారు.. పార్లమెంట్ స్థాయి సంఘం నివేదికలు సైతం వక్రీకరించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.. పార్లమెంటరీ స్థాయి సంఘం దేశంలో వైద్య కళాశాలలు మరిన్ని రావాలని చెప్పే ప్రయత్నం చేసింది.. రానున్న రోజుల్లో 70 వేల సీట్లు అందుబాటులోకి రావాలని చెప్పారు.. పీపీపీ విధానంలో పన్ను రాయితీ ఇవ్వనున్నారు కానీ ఏకంగా వాళ్లకు కట్టబెట్టమనలేదు.. ఇవాళ వైసీపీ కోటి సంతకాలు అని మొదలు పెడితే దాటిపోయాయి.. రాష్ట్ర ముఖ్యమంత్రి కమిషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం మానుకోవాలి.. 18 నెలల్లో ప్రజా వ్యతిరేకత పెరిగిందని వారు గమనించకపోతే వారి కర్మ.. ఇప్పటికైనా చంద్రబాబు పీపీపీ పై పునరాలోచించుకోవాలి.. గవర్నర్ రాష్ట్రానికి సుప్రీం కాబట్టి ఆయనకు ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం..అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

# వైసీపీ బైక్ ర్యాలీలో ఘర్షణ

**అనంతపురం, డిసెంబర్ 15 :**

రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో వైసీపీ నేతలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ బైక్ ర్యాలీలో ఒక వర్గం వారు ముందుకు వెళ్లాంటే.. మరో వర్గం వారు ముందుకు వెళ్లాలంటూ ప్రయత్నించడంతో ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకుని.. ఈ ఘర్షణలో గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల వారికి పోలీసులు సర్ది చెప్పారు. నగరంలోని వైసీపీ కార్యాలయం నుంచి క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు ఈ ర్యాలీ సాగింది. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురంలో వైసీపీ నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్ రెడ్డితోపాటు కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

## విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం



ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది. ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.



ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్‌కు గేట్స్ విద్యార్థుల ఎంపిక

**గుత్తి, డిసెంబర్ 15:**
వచ్చే నెలలో దేశవ్యాప్తంగా నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ పోటీలకు గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సాయి శ్రీనివాస్, ఫయాజ్ ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్త ఎంపికల ప్రక్రియ కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించి జేఎన్టీయూఏటీమ్ ఎంపిక చేశారు. ఈ ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులు జేఎన్‌టీయూ, అనంతపురం యూనివర్సిటీ జట్టు తరపున ఆడనున్నారు. ఇది కళాశాలకే కాదు, మొత్తం జిల్లాకు గర్వకారణం అని విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తేనే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరనే దానికి ఈ విజయం నిదర్శనమని గేట్స్ డైరెక్టర్ శ్రీవాణి," ఎండి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికైన విద్యార్థులకు కళాశాల కరెస్పాండెంట్ పీకే పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ జోయల్ విజయానంద్ మరియు అధ్యాపకులు అభినందిస్తూ, జాతీయ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చూపాలని ఆకాంక్షించారు.



తహసీల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

## పంటలను మద్దతు ధరలతో కొనుగోలు చేయాలి

**సిపిఐ మండల నాయకులు..**

**యాడికి, డిసెంబర్ 15 :**
రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధరలతో కొనుగోలు చేయాలని సోమవారం సిపిఐ నాయకులు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడ్లుతూ ధాన్యం, మొక్కజొన్న, పత్తి, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ నాయకులు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులు మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని .ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, గోనె సంచులు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తేమ శాతం, రంగు మారిందన్న కారణాలతో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు 75 కేజీల బస్తాను తక్కువ ధరకు అమ్మి భారీగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నా మార్కెట్లో రూ.1600 నుంచి 1700కే కొనుగోలు జరుగుతోందని, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పత్తి రైతులు కూడా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల తీవ్రంగా నష్టపోయారని, సీసీఐ కేంద్రాల్లో అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఆరోపించారు.రాయలసీమ జిల్లాల్లో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అరటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కిలో అరటి ధర రూ.0.50 కూడా రావడం లేదని తెలిపారు. వ్యాపారస్తుల సిండికేట్ వల్ల రైతుల ఆదాయం దెబ్బతింటోందని పేర్కొన్నారు. మొంథా తుఫాను కారణంగా భారీ నష్టం జరిగినప్పటికీ రైతులకు ఇప్పటివరకు సరైన నష్టపరిహారం అందలేదని, పంటల భీమా పథకాలు కూడా రైతులకు ఉపయోగపడడం లేదని విమర్శించారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘాలు పలు డిమాండ్లను ప్రకటించాయి. మద్దతు ధరలతో పాటు బోనస్ చెల్లించి పంటలు కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని, పంటల బీమా ఉచితంగా అమలు చేయాలని, వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్.గరిడీ శివన్న, సుబ్బారావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విశిష్ట సేవారత్న అవార్డు అందుకున్న చిన్న వెంకటేసు

**గుత్తి, డిసెంబర్ 15:**
మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుత్తి మండల జనసేన నాయకులు పోతురాజు చిన్న వెంకటేసు గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ విశిష్ట సేవ రత్న అవార్డును అందుకున్నారు. రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో గల పాలెం కోటి గార్డెన్స్ నందు ఆదివారం జరిగిన మాల మహానాడు మరియు మాల సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం నందు ఆయనకు మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఈ అవార్డును ప్రధానం చేశారు. సమాజంలో వివిధ రంగాల్లో మాల జాతిగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న 200 మంది రాష్ట్రస్థాయి నాయకులను గుర్తించి వారికి అవార్డులను మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రధానం చేసినట్లు చిన్న వెంకటేష్ తెలిపారు. మాల మహానాడు జాతీయ నాయకులు మల్లెల వెంకటరావు గొల్ల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మాలల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడిన పలువురికి వివిధ రాజకీయ పార్టీలను ప్రజాసేవ కార్యక్రమాలను పాల్గొన్న రాజకీయ ప్రముఖుల చేత ఈ అవార్డును అందజేశారు. అందులో భాగంగానే అనంతపురం జిల్లా అధ్యక్షులు నాగప్ప నాయకులు మండల రామాంజనేయులు సైతం ఈ అవార్డును రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని పోతురాజు చిన్న వెంకటేష్ తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేసే నారాయణ అభివృద్ధి సంక్షేమ కోసం పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు మల్లెల వెంకట్రావు. గోళ్ళ అరుణ్ కుమార్. మాల మహానాడు జిల్లా నాయకులు నాగప్ప బండల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు



అవార్డు, మెమొంటోతో చిన్న వెంకటేష్



గుంటూరులో అవార్డు అందుకుంటున్న పోతురాజు చిన్న వెంకటేశం

# బైక్ ర్యాలీతో హోరెత్తిన అనంత

**తరలివచ్చిన వైకాపా శ్రేణులు..**

**తాడిపత్రి, డిసెంబర్ 15 :**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం అనంతపురంలో నిర్వహించిన బైక్ ర్యాలీ హోరెత్తింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైకాపా జిల్లా కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించారు. అనంతపురం జిల్లాలో సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులను ప్రత్యేక వాహనంలో తాడేపల్లి వైకాపా కేంద్ర కార్యాలయానికి తరలించారు.



అనంతపురంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న వైకాపా శ్రేణులు



అనంతపురంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



అనంతపురంలో నిర్వహించిన బైక్ ర్యాలీ దృశ్యాలు

# పంటలకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఆదుకోవాలి

**సీపీఐ, రైతుసంఘం..**
**కౌలు రైతు సంఘం ధర్నా..**

**ఆత్మకూరు, డిసెంబర్ 15:**
పండించిన పంటలకు గిట్టుబాటుధర అందించి రైతులను ఆదుకోవాలంటూ సీపీఐ, రైతుసంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయము వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి , కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ, సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివ కౌలు రైతుల కష్టాలపై నినదించారు. మండలవ్యాప్తంగా పత్తి, వేరుశనగ, మొక్కజోన్న తదితర పంటలు రైతులు సాగు చేశారని, పంటకాలం పూర్తిఅయి కోతలు జరుగుతున్నాయన్నారు. అయినా గిట్టుబాటు ధర రైతులకు అందలేదన్నారు. వేరుశనగ సాగుకు రు. 35 వేలు నుండి రూ. 40 వేలు వరకు పెట్టుబడి పెడితే కేవలం ఎకరాకు రెండు, మూడు బస్తాలు దిగుబడి వచ్చిందన్నారు.
క్వింటాలు వేరుశనగ ధర రు. 5 వేలు నుండి రూ.6 వేలు వరకు అడుగుతున్నారన్నారు. మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35,000 రూపాయలు సాగు ఖర్చులు అవుతున్నాయి. నెల కిందట రూ. 2, 300 ఉన్న మొక్కజొన్న క్వింటాలు ధర ఈరోజు రు.1700కు పడిపోయిందన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. వ్యాపారస్తులు నగదు చెల్లించకుండా రెండు మూడు నెలలు తర్వాత డబ్బులు ఇస్తామంటున్నారన్నారు. రైతుల నుండి ప్రయివేటు వ్యాపారస్తులు కోనుగోలుచేస్తున్నారు. రేట్లుతగ్గిస్తున్నారు. కనుక క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేసినప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది. సాగుఖర్చులు అధిక మై దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల బాట పడుతున్నారు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతు వద్ద ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకుప్రభుత్వము గిట్టుబాటు ధర కల్పించాలని ,"కేంద్రరాష్ట ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, రైతు సంఘం మండల కార్యదర్శి పి రామాంజనేయులు, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, నల్లమ్మ, లక్ష్మీదేవి, కృష్ణమూర్తి, గోపాల్ నాయక్, ఓబులేసు, తులసి నాయక్, సిపిఐ నాయకులు గోవిందు, తులసే నాయక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

# ఎర్రవంకపై ఆక్రమణలు నిరూపిస్తే కూల్చడానికి సిద్ధమే

**ఎర్రవంకను ఆక్రమించింది**
**వైకాపా నేతలు జాన్సన్, చాంద్ బాషా..**
**చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ..**

**తాడిపత్రి, డిసెంబర్ 16:**
ఎర్రవంకపై ఆక్రమణలను మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిరూపిస్తే దాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నామని మునిసిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సవాల్ విసిరారు.మునిసిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మీడియాతో కలిసి సోమవారం పుట్లూరు రోడ్డులోని టీటీడీ కళ్యాణమండపం నుంచి ఐశ్వర్యా విల్లాస్ వరకు ఎర్రవంకను పరిశీలించారు. టీటీడీ కళ్యాణమండపం నుంచి ఐశ్వర్యా విల్లస్ వరకు రహదారి ఏర్పాటుకు 10 సంవత్సరాల క్రితం ఏడు మీటర్లు స్థలం ఉచితంగా పంచాయతీరాజ్‌కు ఇవ్వాలని రైతులతో మాట్లాడి ఒప్పించానని, దానికి అంగీకరించిన రైతులు పంచాయతీకి ఉచితంగా ఇచ్చారని తెలిపారు. రహదారి ఏర్పాటు కోసం పంచాయతీరాజ్ శాఖ వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్ అండ్ బికి అప్పజెప్పారని, ఎర్రకాలువ వద్ద ఉన్న మొత్తం స్థలం రైతులకు చెందినదేనని తెలిపారు. 7 మీటర్లతో సింగిల్ రోడ్డు ఏర్పాటు చేస్తే. దాన్ని కాస్త డబల్ రోడ్డు చేశారని, రైతులకు చెందిన ప్రైవేట్ భూమిలో 20 మీటర్లు రోడ్డుకు వదిలి వాళ్లు ప్లాట్లు వేసుకున్నారని తెలిపారు. యల్లనూరు రోడ్డు నుంచి ఐశ్వర్యా విల్లాస్ వెళ్ళే దారి మధ్యలో వైకాపా నేతలు జాన్సన్, చాంద్ బాషాలు మొత్తం ప్రభుత్వ వంకను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. వీటిని కూడా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సర్వే చేయించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ స్థలంలో ఆక్రమణలు ఉంటే వాటిని తొలగించడానికి మేము జేసీబి, హిటాచిలను సమకూరుస్తామన్నారు.
టీటీడీ నుంచి ఐశ్వర్యా విల్లాస్ వరకు ఎర్ర వంకను ఆక్రమించి ప్లాట్లు ఎవరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్నారో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వచ్చి నిరూపించి పేర్లు బయటపెట్టాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన ఆరోపణలు నిరూపించాలని కౌన్సిల్ సభ్యులు మీడియా ముఖంగా కోరారని, అయినా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందించలేదన్నారు. ఈనెల 16న తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు రాజ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించి, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహానికి వినతి పత్రం సమర్పించి, దీక్ష చేయాలని కౌన్సిల్ సభ్యులు నిర్ణయం తీసుకున్నారని, పెద్దారెడ్డి వచ్చి ఆరోపణలు నిరూపించాలని, లేదంటే కౌన్సిల్ సభ్యులు అక్కడే బైఠాయిస్తారన్నారు. పెద్దారెడ్డి రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేశారు కాబట్టి ఖచ్చితంగా వచ్చి నిరూపించాలన్నారు.



ఎర్రవంక వివరాలు తెలుపుతున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



ఎర్రవంకను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయంలో పొట్టిశ్రీరాములుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఎంపీడీఓ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి

**ఆత్మకూరు, డిసెంబర్ 15:**
ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉండి వివక్షకు అవమానాల గురైన తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుట కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు మూలకారకుడైన పొట్టి శ్రీరాములు పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు చిరస్మరణీయులని వారి ఆత్మ సమర్పణ వల్లే భాషా సంయుక్త రాష్ట్రాల ప్రతిపాదన వచ్చి మన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగ కృష్ణయ్య, ఏపీవో వెంకటనారాయణ, శ్రీనివాసులు, ప్రభాకర్, రంగనాథ్, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

**మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి నివాళులు..**

**తాడిపత్రి, డిసెంబర్ 16:**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ సర్కిల్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడని, తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడానికి ప్రాణత్యాగం చేసిన మహనీయుడన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ఉద్యమానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అందుకే పొట్టి శ్రీరాములును అమరజీవియని పిలుస్తారన్నారు.



తహసీల్దార్ పుణ్యవతికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**గుత్తి, డిసెంబర్ 15:**
రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన తుఫాన్ వల్ల పంటల దిగుబడి నష్టపోయిన, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని నాయకులు తాసిల్దార్ పుణ్యవతి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన వరి మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో గుత్తి,పట్టణంలో ని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం,గుత్తి,తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి, రమేష్ బాబు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, మండల సహాయ కార్యదర్శి మధు, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, సీనియర్ నాయకులు షఫీ, డానియల్, టియం.బాషా, భాస్కర్, ఆదినారాయణ, షేక్షావలి, ఆటో రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు నివాళులు

**యాడికి, డిసెంబర్ 15 :**
యాడికి మండల కేంద్రం లోని పంచాయతీ కారాలం సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి యాడికి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కొరకు తన ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు నివాళు లర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు . పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళు లర్పిస్తున్న ఆర్గవైశ్య యువజన సంఘం సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ భార్గవ్

## 21న పల్స్ పోలియో విజయవంతం చేయండి

డాక్టర్ భార్గవ్..

**అమరాపురం, డిసెంబర్ 15:**
మండల పరిధిలోని హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై డాక్టర్ భార్గవ్ సోమవారం, అంగన్వాడీ వర్కర్లకు, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం. ఎం ఎల్.హెచ్. పి.లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భార్గవ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 31 బూత్‌లలో 0-5 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు 2,832 ఉన్నారని, ఏడు సచివాలయాలు 45 మంది అంగన్వాడీ వర్కర్లు 23 మంది ఆశా వర్కర్లు వీరితోపాటు ఏ.ఎన్.ఎం.లు ఎం.ఎల్. హెచ్. పి. లు పాల్గొంటారని డాక్టర్ భార్గవ్ తెలిపారు. ఆదివారం పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, విజయవంతం చేయాలని, డాక్టర్ భార్గవ్ కోరారు.



వరి పొలంలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

## వరి పంటలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, డిసెంబర్ 15:**
ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వరి పంటలో పంటల దిగుబడి అంచనా కొరకు అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. సోమవారం మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో సర్వే నెంబర్ 29-2సిలో రైతు బయపరెడ్డి పొలములో సాగుచేసిన వరి పొలంలో5%ఇ%5 కొలతలలో పంటకోత ప్రయోగాలు నిర్వహించగా11 కేజీల 012 గ్రాములు దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ సత్యనారాయణ, ఇన్సూరెన్స్ అధికారి చాంద్బాషా, రైతులు పాల్గొన్నారు.

## 18న ముదిగుబ్బలో 'గ్రీవెన్స్ డే'

**ముదిగుబ్బ, డిసెంబర్ 17:**
ముదిగుబ్బ మండల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఈ నెల 18వ న తహశీల్దారు కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' నిర్వహించనున్నట్లు ఇన్చార్జి తహశీల్దార్ మునిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం ఆర్డీవో మహేష్ హాజరై ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని, ప్రజలు సమర్పించే అర్జీలను పరిశీలించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూ సమస్యల్లో భాగంగా చుక్కల భూములు, సెక్షన్ 22ఏ కు సంబంధించిన అంశాలు, రీసర్వే సమస్యలు, రెవెన్యూ సంబంధిత వివాదాలు, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను కూడా వినతుల రూపంలో (దరఖాస్తులుగా) సమర్పించవచ్చని ఇన్చార్జి తహశీల్దార్ మునిస్వామి వివరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆర్డీవో కార్యాలయ అధికారులు కోరారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందగలరని అధికారులు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ ఆధార్ తో పాటు ఫోన్ నెంబర్ సమాచారంతో రావాలని సూచించారు.



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

## సబ్సిడీ యూరియా సద్వినియోగం చేసుకోండి

**గుడిబండ, డిసెంబర్ 15:**
ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న యూరియాను సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో ప్రెసిడెంట్ మద్దనకుంటప్ప పేర్కొన్నారు. మండల కేంద్రమైన గుడిబండ సింగల్ విండో సొసైటీ నందు సోమవారం రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కొరత లేకుండా సకాలంలో యూరియాను సబ్సిడీతో అందిస్తుందని మిర్చి, వరి, రాగి, వేరుశనగ, మల్బరీ తదితర పంట సాగు చేసుకునే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే గోడాన్లో రెండు లోడ్ ల బస్తాలు యూరియా అందుబాటులో ఉందని రైతులు వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో రాజన్న,మైనార్టీ నాయకుడు షబ్బీర్,రైతులు పాల్గొన్నారు

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

## మండల రెవెన్యూ సిబ్బంది నివాళులు..

**అగళి, డిసెంబర్ 15:**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి ఆత్మార్పణ దినోత్సవాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుబ్బారావు, ఆర్ ఐ చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తాసిల్దార్ సుబ్బారావు పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడని, తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడానికి ప్రాణత్యాగం చేసిన మహనీయుడన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి,భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ఉద్యమానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అందుకే పొట్టి శ్రీరాములును అమరజీవియని పిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్,డిప్యూటి ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్,సి ఎస్ డి టి భాగ్యలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ గురన్న, వీఆర్వోలు దొడ్డేగౌడ్,నరసింహమూర్తి, సూర్య ప్రకాష్,చంద్రమౌళి, కీర్తి రాజు,వరలక్ష్మి,లక్ష్మీదేవి, కుమారి,సర్వేయర్లు వీఆర్ఏలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసిల్దార్ సుబ్బారావు

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

**అమరాపురం, డిసెంబర్ 15:**
అమరాపురం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తహసీల్దార్ లక్ష్మీ నరసింహ, ఆర్. ఐ. విన్సెంట్ పాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ .పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నెల్లూరు జిల్లాలోని పడమటపల్లిలో జన్మించారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, స్వాతంత్ర్యం తర్వాత ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల ఆమరణ నిరాహారదీక్ష చేసి, 1952 డిసెంబరు 15న మరణించారన్నారు. ఆయన మరణం "అమరజీవి"గా మారిన శ్రీరాములుకు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు దారితీసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రజిత, రెవిన్యూ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాదిరాజు, వేణు,రఘు, శ్రీధర్, అమర్, పని రాజ్, ఇతరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ లక్ష్మీ నరసింహ

# రైతులు కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించుకోవాలి

## తహసీల్దార్ లక్ష్మీ నరసింహ..

**అమరాపురం, డిసెంబర్ 15:**
రైతులు తాము కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీచుకోవాలని తహసీల్దార్ లక్ష్మీ నరసింహ కోరారు. అమరాపురం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహ, ఆర్. ఐ. విన్సెంట్ పాల్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ రైతులు తాము కొనుగోలు చేసిన భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా స్టాంప్ కాగితాలపై భూములు కొనుగోలు చేసినటువంటివి, రాయించుకున్న అలాంటి భూములను ప్రభుత్వం క్రమబద్ధీకరించుకోనేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. రైతులు తమ వద్ద ఉన్న ఆధారాలను తీసుకుని వస్తే వాటిని పరిశీలించి అన్ని విధాల అర్హత కల భూములను సదరు రైతులు, రైతులకు పూర్తి హక్కులు ఉండేలా క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ ఆధారాలతో సచివాలయం పోయి ఆన్లైన్లో అప్లై చేసుకుని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. విన్సెంట్ పాల్, రెవిన్యూ సిబ్బంది,




గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనరసింహ



కార్యక్రమంలో పాల్గొన్న రైతులు






.గ్రామ సభలో మాట్లాడుతున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్. గ్రామ సభకు హాజరైన అధికారులు, ప్రతినిధులు

# వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**అమరాపురం, డిసెంబర్ 15:**
పావగడ నియోజకవర్గం నిడుగల్లు (ఓబలి) ఎస్.ఆర్ పాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అర్చకులు హరీష్ బట్టర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఉదయం శ్రీ అయ్యప్ప స్వామికి ప్రాణ ప్రతిష్ఠ , అభిషేకం, హోమం తిరువీధి ఉత్సవం పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామిని పూలతో అలంకరణ చేశారు. మాలాధారణ ధరించిన అయ్యప్పలు పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు మదనకల్ సుదీప్ స్వామి పాల్గొన్నారు. వచ్చిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.




శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేసిన దృశ్యం





శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న అర్చకులు హరీష్ బట్టర్. హోమంలో పాల్గొన్న మాలాధారులు, భక్తులు



అమరజీవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

## పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం

బత్తలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఘన నివాళి

**బత్తలపల్లి, డిసెంబర్ 15 :**
తెలుగు ప్రజల ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అధికారులు నివాళులర్పించారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన మద్రాసులో 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలను అర్పించిన మహనీయుడని కొనియాడారు.భాషా, సంస్కృతి పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు.అమరజీవి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని త్యాగం,సేవ,పట్టుదల వంటి విలువలను అలవర్చు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహా నాయుడు,ఉప ఎంపీడీవో క్రిష్టప్ప,జీఎస్ డబ్ల్యూఎస్ అధికారి రామ్మోహన్ నాయుడు, ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి అశోక్, కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణ తరగతుల్లో పాల్గొన్న టిడిపి నేతలు

**రోళ్ల, డిసెంబర్ 15 :**
విజయవాడ తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ శిక్షణ కార్యక్రమంలో నిర్వహించిన టిడిపి శిక్షణ తరగతుల్లో టిడిపి నేతలుమండల పార్టీ కన్వీనర్ జికె ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ పాల్గొన్నారు. మడకశిర శాసనసభ్యులు ఎం.యస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు రొళ్ల, అమరాపురం మండల పార్టీ అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శిల శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తో కలిశారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హోం మంత్రి సూచించినట్లు వారు తెలిపారు.



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న కన్వీనర్ జికె ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్



హోం మంత్రి అనితను కలిసిన కన్వీనర్ జి కె ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్

## పంచాయతీ విభజనపై సలహాలు సూచనలు ఇవ్వండి

ఎంపీడీవో రామారావు..

అమరాపురం, డిసెంబర్ 15:
అమరాపురం మండలంలో గ్రామపంచాయతీల విభజనపై రాజకీయాల పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకుల సలహా సూచనలు రాతపూర్వకంగా అందజేయాలని ఎంపీడీవో రామారావు కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈఓఆర్డి ప్రసాద్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామ సభలో పంచాయితీల విభజనపై వచ్చే అర్జీలను తీసుకోవాలనీ ఆయన కోరారు. ప్రస్తుతమున్న పంచాయతీలో ఏఏ గ్రామాలను కలిపి కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలి దానిపై రాతపూర్వకంగా అర్జీలు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నరేష్, ఈరన్న, నాగవేణి, గౌరమ్మ, యోగానంద, రాజేష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామారావు

## యూటీఫ్ ఎస్ఎస్సి -2026 మోడల్ ప్రశ్నాపత్రం విడుదల

:

**రోళ్ల, డిసెంబర్ 15 :**
మహాత్మ జ్యోతిబాపూలే గుడిబండ బాలికల కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ రొద్దం వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి -2026 మోడల్ పేపర్స్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు(యూటీఫ్) కే. భూతన్న,జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా యూటీఫ్ సంఘం సి,డి,గ్రేడ్ విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిష్ణాతులైన, విశేష అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే రూపొందించి మోడల్ పేపర్ సి,డి, గ్రేడ్ విద్యార్థులు ?? ఉత్తీర్ణత అవ్వడానికి దోహదపడుతుందని , పేద, బడుగు బలహీన వర్గాల బాలికలు కష్టపడి చదివి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత ప్రథమ విద్య సంఘసంస్కర్తలు అయిన జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మడకశిర మండల అధ్యక్షులు వి.యన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి వై. జోగప్ప, మండల గౌరవ అధ్యక్షులు ఈ. నరసింహమూర్తి, ఎంజేబీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మోడల్ ప్రశ్నపత్రాలు విడుదల చేసిన ఉపాధ్యాయులు



విద్యార్థులకు మోడల్ ప్రశ్నపత్రాల పుస్తకాలను అందిస్తున్న ఉపాధ్యాయులు


పార్టీ జెండా ఎగురవేస్తున్న దృశ్యం

## సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

**కోసిగి, డిసెంబర్ 15 :**
విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు కోరారు .సోమవారం కోసిగిలో సిఐటియు జెండాను ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు ఎగరవేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ ను తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కుతున్నారని ఆయన విమర్శించారు .8 గంటల పని విధానంలో 12 గంటల విధానాన్ని తీసుకొస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు ఆశా కార్యకర్తలకు ,గత ప్రభుత్వంలో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .శ్రీ బస్సు వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు .అదేవిధంగా వాహనాలు ఫిట్నెస్ పేరుతో నా చలానా పేరుతో నా వేలాది రూపాయలు వసూలు చేస్తూ డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కార్మిక ప్రయోజనాలను కాపాడాలని లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. విశాఖపట్నంలో జనవరి 4న బహిరంగ సభలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎఫ్ ని భారాన్ని లూసమ్మ పద్మ ఆటో యూనియన్ నాయకులు అమీర్ వెంకటేష్ చిన్నప్ప బోలో యూనియన్ నాయకులు కిందిగిరి వెంకటేష్ తిమ్మప్ప షేక్షావలి గోపాల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న రెవిన్యూ అధికారులు

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

**ఆగలి, డిసెంబర్ 15 :**
తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను రెవిన్యూ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు.తెలుగు ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు 1952 అక్టోబర్ 19 నుంచి డిసెంబర్ 15 వరకు 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నిరంజన్ రెడ్డి సహాయకులు మంజునాథ్ రావు జూనియర్ సహాయకులు రఫీక్, వీఆర్వో లు వేణుగోపాల్, లక్ష్మీనరసింహ, చిరంజీవి, హరిత,ధనలక్ష్మి, సర్వేయర్ జయరాం, కంప్యూటర్ ఆపరేటర్ నరసింగౌడ్ సిబ్బంది బాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుమర్రి హైస్కూల్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం పరిశీలన

**రొళ్ల, డిసెంబర్ 15 :**
మడకశిర శాసనసభ్యులు ఎం యస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర మండలం కల్లుమర్రి హైస్కూల్ లో హెలికాప్టర్ ల్యాండింగ్ స్థల పరిశీలన చేశారు. 20 డిసెంబర్ 2025 నుండి 31 మే 2026 వరకు టైమ్ డొమైన్ విద్యుదయస్కాంత అయస్కాంత భౌగోళిక సర్వేలను నిర్వహించడానికి రిజిస్ట్రేషన్ నంబర్ విటి ఆర్ ఆర్ ఎచ్, బెల్ హెచ్ 125 కలిగిన హెలికాప్టర్ కోసం ఆపరేషన్ అనుమతి, ల్యాండింగ్, టేకాఫ్, పార్కింగ్ రాత్రి అనుమతిని అందించాలని అభ్యర్థన చేశారు.భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ కింద అనుబంధ కార్యాలయం అయిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రిమోట్ సెన్సింగ్, ఏరియల్ సర్వేస్, భారత ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పైలట్ ప్రాజెక్ట్ కింద భారతదేశంలోని కర్నాటక ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో గుర్తించబడిన ఖనిజ సంభావ్య ప్రాంతాలపై టైమ్ డొమైన్ ఎలక్ట్రోమాగ్నెటిక్ (ఇ డి ఇ ఎం) మరియు అయస్కాంత డేటాను పొందేందుకు హెలిబోర్న్ సర్వేలను నిర్వహిస్తోంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో అవుట్‌సోర్స్ ఏజెన్సీ ద్వారా హెలిబోర్న్ సర్వే నిర్వహించబడుతోంది. మెస్సర్స్ ఎక్స్‌కాలిబర్ మెకెఫర్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ ఎక్స్‌కాలిబర్ మల్టీఫిజిక్స్ (గ్రూప్ ఎస్.ఎల్. కన్సార్టియం.(ఎక్స్‌కాలిబర్ గ్రూప్ హెల్లింగ్ కంపెనీ) మెస్సర్స్ గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ లిమిటెడ్‌ను గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ లిమిటెడ్ హెలికాప్టర్ రకం హెచ్ 125 తో గుర్తించబడిన ఖనిజ లక్ష్య సంభావ్య ప్రాంతాలపై హెలిబోర్న్ సర్వే నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ (పీయా)గా ఎంపిక చేశారు. రిజిస్ట్రేషన్ నంబర్ విటి- ఆర్ ఆర్ ఎచ్ ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్య సాయి (పుట్టపర్తి) జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో హెలిబోర్న్ సర్వే నిర్వహిస్తున్న గుర్తించబడిన సంభావ్య ప్రాంతాలను అనుబంధం-1లో జతచేసిన మ్యాప్‌లో బ్లాక్ హెచ్ 3-3 %ం హెచ్ 3-5గా చూపించారు.గతంలో, రాజస్థాన్‌లోని సిరోహి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు మరియు ఒడిశాలోని సంబల్‌పూర్, డియోగఢ్, దెంకనల్ జాజ్‌పూర్ జిల్లాలలో నవంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు హెలిబోర్న్ సర్వే జరిగింది. ఈ సర్వేలను మెస్సర్స్ గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ లిమిటెడ్, న్యూఢిల్లీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బెంగళూరులోని రిమోట్ సెన్సింగ్ %ం ఏరియల్ సర్వే అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు మడకశిర ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి , ఆర్ అండ్ బి డి ఇ లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, హై స్కూల్ హెడ్ మాస్టర్, వీఆర్వో,డీలర్ మధుసూదన్ అగ్రంపల్లి మారుతి రెడ్డి పాల్గొన్నారు


హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలి

### అట్టహాసంగా క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.. ఎస్ఐ నిరంజన్ రెడ్డి..

**పెద్దకడబూరు, డిసెంబర్ 15 :**
క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి, టీడీపీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, దశరథ రాముడు, నీలకంఠ రెడ్డి, గుమ్మల రాజేష్ పిలుపు పలికారు. సోమవారం పెద్దకడబూరు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి సహకారంతో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆర్సీఎం ఫాదర్ రాజేంద్ర ప్రత్యేక ప్రార్థనల అనంతరం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఆర్గనైజర్లు క్రికెట్ టోర్నమెంట్ ను నిష్పక్షపాతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కోరారు. క్రీడలు వ్యక్తుల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.


మాట్లాడుతున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి

టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన ప్రథమ జట్టుకు టీడీపీ యువనేత బాపురం ఇంద్రసేనారెడ్డి తరుపున రూ. 30,116, ద్వితీయ జట్టుకు ఎస్సీ కాలనీలోని క్రికెట్ మాజీ సీనియర్ ఆటగాళ్ల తరుపున రూ. 20,116 నగదుతోపాటు షీల్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు. టోర్నమెంట్ లో ప్రతిభ కనబరచిన క్రీడాకారునికి శ్రీ వీరలింగేశ్వర ఫర్టిలైజర్ యజమాని దిద్దికాట్ లింగన్న తరుపున మ్యాన్ ఆఫ్ ది సిరీయస్ రూ. 2016, ఫైనల్ మ్యాచ్ లో ప్రతిభ కనబరచిన క్రీడాకారునికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద రూ. 1516 అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు విజయమే లక్ష్యంగా ఆడాలని పిలుపు పలికారు. అనంతరం ఎస్ఐ నిరంజన్ రెడ్డి, టీడీపీ యువనేత ఇంద్రసేనారెడ్డి కొట్టిసేపు క్రికెట్ ఆడి అలరించారు. ఆరంభ మ్యాచ్ పెద్దతుంబళం, పెద్దకడబూరు యువస్టార్ జట్ల మధ్య జరిగింది. ఇందులో పెద్దతుంబళం జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మబ్బు అంజినయ్య, కటిక బాబు, రామాంజనేయులు, సీనియర్ మాజీ ఆటగాళ్లు గుమ్మల లక్ష్మన్న, కవిటెళ్ల పెద్దయ్య, తపాల ప్రతాప్, ఆర్గనైజర్లు గుమ్మల ఆంథోని, చిన్నతుంబళం ఆనందరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఆర్సీఎం ఫాదర్ రాజేంద్ర



క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి. బ్యాటింగ్ చేస్తున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి

# ఎల్లెల్సీకి ఫిబ్రవరి 28 వరకు సాగునీరు విడుదల చేయాలి

### సీపీఎం ధర్నా..

**పెద్దకడబూరు, డిసెంబర్ 15 :**
ఎల్లెల్సీ కాలువకు 2026, ఫిబ్రవరి 28 వరకు సాగునీరు విడుదల చేయాలంటూ సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు హనుమంతు, దీవైఫ్ఐ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎల్లెల్సీ కాలువకు వచ్చే ఫిబ్రవరి ఆఖరి వరకు వచ్చిందే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ లో అధిక వర్షాల మూలంగా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు


తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. రబీ కింద అరకొరగా సాగు చేసిన పంటలకైనా ఫిబ్రవరి వరకు సాగునీరు విడుదల చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని తెలిపారు. అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం తక్షణమే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కోరారు.
మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలకు పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరు చేయాలన్నారు. హౌసింగ్ కింద ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం జారీ చేసిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు తక్షణమే ఇవ్వాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాసులు, బసప్ప, వీరేష్, మహాదేవ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పల్లె నివాసంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**అనంతపురం, డిసెంబర్ 15 :**
శ్రీనివాసుడు మరియు పద్మావతి అమ్మ వారి వివాహ కళ్యాణం కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి దంపతులు చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ మహోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వియ్యంకులు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తల్లిదండ్రులు సౌభాగ్యరాణి ,శంకర్ రెడ్డి, మాజీ మంత్రి సోదరులు పల్లె రామకృష్ణారెడ్డి , పల్లె చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు మాజీ మంత్రి, మరియు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బంధువులు ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీనివాసులు ,పద్మావతి అమ్మ వారి కళ్యాణాన్ని అత్యంత పవిత్రంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పెద్దకడబూరులో ఉపాధి పనులు ప్రారంభం

**పెద్దకడబూరు, డిసెంబర్ 15 :**
పెద్దకడబూరు గ్రామంలో వలసలు నివారించేందుకు సోమవారం గ్రామ శివారుల్లోని పొలాల్లో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి కొబ్బరికాయ కొట్టి ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. కూలీలు కచ్చితమైన కొలతలతో పనులు చేసి రోజుకు రూ. 321 వేతనం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా బినామీలను అరికట్టినట్లయితే మంచి వేతనం పడుతుందన్నారు. వలసలు వెళ్లొద్దని, ఉపాధి పనులకు వెళ్లాలని పిలుపు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు తలారి అంజి, మొట్రు ఈరన్న,, హనుమంతు, అశన్న, ఇమ్మానుయేలు పాల్గొన్నారు.


ఉపాధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన నాయకులు



ఉపాధి పనులను ప్రారంభిస్తున్న టీడీపీ నేతలు నరవ రమాకాంతరెడ్డి, మొట్రు రామాంజనేయులు




రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి వరప్రసాద్

## యూరియా పంపిణీ

**కోసిగి, డిసెంబర్ 15 :**
కోసిగితో పాటు, మండలంలోని సజ్జల గుడ్డం , పెద్ద బొంపల్లి, మొడలగు గ్రామ రైతులకు కోసిగిలోని రైతు సేవా కేంద్రం ద్వారా సోమవారం నాడు యూరియా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంటలు సాగు చేసిన రైతులు యూరియా కొరకు సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించినట్లయితే రిజిస్ట్రేషన్ చేసి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అవకాశాన్ని రబీ సీజన్లో పంటలు సాగుచేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుండెపోటుతో వైసీపీ కార్యకర్త మృతి

**పెద్దకడబూరు, డిసెంబర్ 15 :**
పెద్దకడబూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కోరి లింగన్న ( 45 ) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తన కుమారుడికి కర్నూలులో వైద్యం చేయించడానికి ఆర్టీసీ బస్సులో వెళుతుండగా కోడుమూరు సమీపంలో ఆకస్మికంగా కోరి లింగన్నకు వాంతులు కావడంతోపాటు ఛాతి నొప్పి వచ్చింది. తండ్రి కొడుకులు బస్సు దిగారు.


కోరి లింగన్న ( ఫైల్ ఫోటో )

గుండెపోటుతో రహదారి పక్కనే పడిపోవడంతో చుట్టుపక్కల వారు అప్రమత్తమై కోడుమూరు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి గుండెపోటుతో కోరి లింగన్న మృతి చెందినట్లు తెలిపారు. ఆకస్మికంగా కోరి లింగన్న మృతి చెందడంతో భార్య కోరి జయమ్మ రోదిస్తున్న తీరు అందరిని కంట తడి పెట్టించింది. మృతుడికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కోరి లింగన్న మృతదేహానికి మాజీ ఎంపీపీ దిద్దికాట్ రఘురామ్, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ నాయకులు బ్రహ్మయ్య ఆచారి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


మంత్రులను కలిసిన మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు

## పార్టీ అభివృద్ధికి కృషి

**అమరాపురం, డిసెంబర్ 15:**
అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని మండల కన్వీనర్ కృష్ణమూర్తి ,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. విజయవాడ మంగళగిరి సెంట్రల్ పార్టీ కార్యాలయము నందు సోమవారం శిక్షణ కార్యక్రమంలో హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు పార్టీ ఎలా అభివృద్ధి చేయాలో అవగాహన కల్పించారు. ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యులు గంజి చిరంజీవి ,హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శిక్షణ కార్యక్రమం హాజరై పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలను వివరించినట్లు తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శిక్షణ కార్యక్రమానికి హాజరవుతారని వారు తెలిపారు.

## పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ పూర్తి

**అమరావతి, డిసెంబర్ 15:**
పోలీసు శాఖలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియను కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో సరిపుచ్చిన కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది. 6,100 మంది రిక్రూట్ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వగా అందులో 6,014 మంది సెలక్ట్ అయ్యారు.

## నేడు కాశినాయన 30వ ఆరాధన మహోత్సవం

**బత్తలపల్లి, డిసెంబర్ 15 :**
మండలంలోని మాల్యవంతం సమీపంలోని కాశీనాయన ఆశ్రమంలో గ్రామ పెద్దల సహకారంతో మంగళవారం 30వ ఆరాధన మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం తెల్లవారుజామున 6 గంటల నుంచి మహాగణపతి, అన్నపూర్ణేశ్వరి, లక్ష్మీనరసింహ సమేత శ్రీకాశీనాయన పూజా కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. రాత్రి కాశీనాయన గ్రామోత్సవం, జ్యోతుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అష్టమాంకములు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.



రోడ్డును తొలగించిన దృశ్యం

## ఉన్న రోడ్డు పాయే.. కొత్త రోడ్డు రాకపాయే...

**అట్లూరు, డిసెంబర్ 15:**
మండలంలోని బద్వేల్- కడప ప్రధాన రహదారి మెయిన్ రోడ్డు నుంచి కొండూరు గ్రామం వరకు ఒక మాదిరిగా ఉన్న కొండూరు కు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ను తారు రోడ్డుగా మార్చే క్రమంలో ముం దున్న రోడ్డును పూర్తిగా తొలగించి, దానిపై కంకర చిప్స్ మాత్రమే వేశారు. సుమారు 6 నెలలు గడుస్తున్న ఇప్పటికీ అతిగతి లేదని వాహన దారులు వాపోతున్నారు. ఉన్న రోడ్డు పోయే, కొత్త రోడ్డు రాకపోయే అని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డు సమస్యను పరిష్కరిస్తారని వాహనదారులు ఆశిస్తున్నారు.

## ప్రజల అర్జీలకు పరిష్కారం చూపండి

### తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 15 :**
సోమవారం తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి ఏపీఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య , హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న తాసిల్దార్ సంజీవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామి

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామి..

**రామకుప్పం, డిసెంబర్ 15:**
స్వయం సాకార సంఘ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు సీసీలు, మహిళలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణా దుకాణాలు, పదినిమిషాలు ,బ్యూటీ పార్లర్లు, హెూటళ్ళు, ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్, చేనేత కార్మికులు తదితర వాటికి బ్యాంకు రుణాలు అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘం లోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నారాయణ చారి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నర్సింహులు, ఎంపీపీ సులోచన గురప్ప, నేతలు సీతాపతి, రామ్మూర్తి ,చలపతి, రామకృష్ణప్ప, రఘు, రవి రెడ్డి, నందా రెడ్డి, అల్లి శీన, అవినాష్, మంజునాథ్, అదిల్, సురేష్, భాస్కర్, ఆంజనేయప్ప అలివేలమ్మ పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### కమిషనర్‌కు వినతిపత్రం.. సిపిఎం నాయకులు..

**బద్వేల్, డిసెంబర్ 15:**
బద్వేలులోని సుందరయ్య కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌కి సిపిఎం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ 18వ వార్డు సుందరయ్య కాలనీ పట్టణ శివారు ప్రాంతంగా ఉండి అక్కడ నివసిస్తున్న వారందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలని, ఈమధ్య వరుసగా కురిసిన ఆకాల వర్షాలతో సుందరయ్య కాలనీలో చాలా స్తంభాలకు వీధి దీపాలు మరమ్మత్తులకు గురయ్యాయన్నారు. వర్షాలకు మట్టి రోడ్లు కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయని, వీధుల ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు దట్టంగా మొలచి పాదచారులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. వీధి దీపాలు వెలగకపోవడం వలన విష సర్పాలు తిరుగుతుండటంతో రాత్రివేళలో కాలనీవాసులు, చిన్నపిల్లలు వీధులలో సంచరించాలంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ సుందరయ్య కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత విభాగధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి సగిలి రాయప్ప,సభ్యులు దస్తగిరి, పత్తూరు యువరాజ్,చాపల్లి సుధాకర్,రాజు, షేక్ ఆదిల్ బాష పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు..



ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రామకుప్పం, డిసెంబర్ 15:**
మండలంలోని ఆనిగానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. సోమవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను స్థానిక కూటమి నేతలు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి దుశ్యాలవాలతో సత్కరించారు. విద్యార్థులకు మంచి విద్యా బోధనలు అందించిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు అభిమాన గురువులు ఉమాపతి ,ధనుంజయ, రమేష్ రెడ్డి, శశిరేఖ, శ్రీనివాసులు, నారాయణ లు బదిలీపై వెళ్తున్న వీడలేక విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఎస్ఎంసి చైర్మన్ బీరప్ప, శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## అరాచకాన్ని ప్రోత్సహిస్తోన్న వైసిపి

### మాజీ ఎమ్మెల్సీ గౌనువారి శ్రీనివాసులు

**రామకుప్పం, డిసెంబర్ 15:**
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ నేతలు అరాచకాన్ని సృష్టించి ప్రోచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి అండతో వెన్నెల్లి ఐదేళ్లలో పల్నాడుని వాళ్లకడుగా మార్చారని ధ్వజమెత్తారు. గత ఐదు సంవత్సరాలలో 8 హత్యలు, 80 దాడులు జరిగాయని బడుగు బలహీనవర్గాలు మైనార్టీలపై అరాచకం సృష్టించారు. అత్యలు, కుట్రలు, కుతంత్రాలు చేసేందుకు జగన్ రెడ్డికి అలవాటయింది అన్నారు . మాచర్లలో ప్రజలు రాక్షసుడి పీడ వదిలిందని సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రం పట్ల, సమాజం పట్ల జగన్ రెడ్డికి ఏ బాధ్యత లేదని స్వార్థం, మోసం, నేరం ఇలాంటివి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.



## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ..

**రామకుప్పం, డిసెంబర్ 15:**
మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామాపురం తండాలో వైసిపి నుంచి టిడిపిలోకి ఏడు కుటుంబాలు చేరారు. వారికి టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా స్వాగతించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి దశ దిశ అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతోనే సాధ్యమవుతుందన్నారు. రామాపురం తాండ గ్రామంలో టిడిపి కంచుకోటగా మరి ఇతర పార్టీలకు చోటు లేకుండా నిలిచారని గ్రామస్తులను అభినందించారు. గ్రామంలోని సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునుస్వామి నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు, నరసింహులు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణా నాయక్, సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, జయశంకర్, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, కడ సభ్యుడు రఘు, నేతలు జయశంకర్, నందా రెడ్డి, విజయ్, నాగభూషణం, వెంకటేష్, జయి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో కూటమి నేతలు



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కూటమి నేతలు

## ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి విశేష పూజలు

**రామకుప్పం, డిసెంబర్15:**
స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి కూటమి నేతలు విశేష పూజలు చేశారు. దివంగత నేత ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని నేతలు కొనిఆడారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి నియోజకవర్గ వికలాంగుల సమైక్య అధ్యక్షుడు మురళి పాలాభిషేకం చేశారు. వికలాంగుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, రామరాజు నాయక్, నరసింహులు, సీతాపతి, గుర్రప్ప, రామ్మూర్తి, రామకృష్ణప్ప , రఘు, రవి రెడ్డి, నాగభూషణం, జయశంకర్, మహమ్మద్ రఫీ, నందా రెడ్డి, విజయ్, అవినాష్, ఆదిల్, మంజునాథ్, మురళి, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

## 21న పల్స్ పోలియో

### మండల అధికారులు పాల్గొనాలి.. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి..

**యాడికి, డిసెంబర్ 15 :**
జిల్లా వైద్య. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈవీ దేవి ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొనాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ఈనెల 21వ తేదీ పల్స్ పోలియో ప్రోగ్రామ్‌లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి , తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసుల, ం పి హెచ్ ఎన్ శోభకుమారి యాడికి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు సుమంత్ రెడ్డి

## ఫోక్సో చట్టం, మహిళల రక్షణపై అవగాహన

**గుత్తి, డిసెంబర్ 15:**
గుత్తి మండల పరిధిలోని కరటికొండ, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఫోక్సో చట్టం మహిళల రక్షణ అంశాలపై సోమవారం పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుత్తి ఎస్సై సురేష్ సిబ్బంది, శక్తి టీమ్‌తో కలిసి కరిడికొండ స్కూలు, గుత్తి టౌన్‌లో ఉన్న కేజీబీవీ స్కూల్, కాలేజి, అమృత టాక్స్ వెనకాల ఉన్న ఎస్సీ కాలనీలో మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళల రక్షణ, పోక్సో చట్టం, ఎస్సీ ఎస్టీ చట్టాలు, డైల్ 100 ప్రాముఖ్యత, సైబర్ మోసాల గురించి వివరించారు. ప్రజలు, మహిళలు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి మహిళల హక్కులను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.



విద్యార్థినులు, మహిళలకు అవగాహన కల్పిస్తున్న గుత్తి పోలీసులు



విద్యార్థినులు, మహిళలకు అవగాహన కల్పిస్తున్న గుత్తి పోలీసులు



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

## వైసీపీ శ్రేణులతో హెూరెత్తిన ఎర్రగొండపాలెం

**దోర్నాల, డిసెంబర్ 15:**
వైయస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం 'శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి' ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో కోటి సంతకాల సేకరణ ప్రతులను తరలించే కార్యక్రమం నిర్వహించారు. కోటి సంతకాల సేకరణ ప్రతులను తరలించే వాహనాన్ని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు



కోటి సంతకాల సేకరణ ప్రతులను తరలించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

## భారీగా తరలివచ్చిన పార్టీ శేణులు.. మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి..

**శ్రీశైలం, డిసెంబర్ 15:**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ప్రజల నుండి నాలుగు లక్షలకు పైగా సేకరించిన సంతకాలను నంద్యాల నుండి ర్యాలీగాగా డీసీఎం వాహనంలో జెండా ఊపి తాడేపల్లి ప్రధాన కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ



ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అభిమానులు

## వైకాపా కోటి సంతకాల ప్రతులు తరలింపు

జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి చేశాయపాకపనేజ ప్రతి గ్రామంలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలు స్వచ్ఛందంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశానపాకపనేజ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఎందుకు చేయకూడదంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ప్రవేట్ మెడికల్ కాలేజీలకు ఉన్న భేదం ప్రైవేట్ హాస్పిటల్‌లో డబ్బులు చెల్లించి వైద్యం చేపించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు వైద్యం ఉచితంగా చేయడానికి వీలవుతుందన్నారు. చదువుకున్న పేద ప్రజలందరికి మెరిట్ వచ్చిన విద్యార్థులకు ఒక్క రూపాయి డొనేషన్ కట్టకుండా ఎంబిబిఎస్ సీటు వచ్చే పరిస్థితి ఉంటుందిజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదు మెడికల్ కాలేజీలను పూర్తి చేశానపాకపనేజ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు రాకూడదనే ఉద్దేశంతోనే మెడికల్ కాలేజీలను పీపీసీ విధానంతో ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రతి ఒక్క నాయకునికి,కార్యకర్తకు, కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాల ప్రజల నుండి సేకరించిన నాలుగు లక్షలకు పైగా సంతకాలను తాడేపల్లి ప్రధాన కార్యాలయానికి పంపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



కోటి సంతకాల సేకరణ పత్రాలను తరలించే డీసీఎం వ్యానును జండా ఊపి పంపిన వైఎస్ఆర్సిపి నాయకులు



మావులూరు శ్రీనివాసులు రెడ్డిని సత్కరిస్తున్న గ్రామస్తులు

## మావులూరును సత్కరించిన సిగినం సుబ్రమణ్యం

**నెల్లూరు, డిసెంబర్ 15:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. అయన స్వగృహంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గంగపట్నం బిట్-2 పల్లిపాలెం నాయకులు సిగినం సుబ్రహ్మణ్యం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



మావులూరు శ్రీనివాసులు రెడ్డిని సత్కరిస్తున్న సిగినం సుబ్రహ్మణ్యం

## బాల్య వివాహ ముక్త భారత్‌పై అవగాహన

**నెల్లూరు, డిసెంబర్ 15:**
నెల్లూరు జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల హై స్కూల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తా భారత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో బాలికలకు ఐ సి పి ఎస్ పి ఓ సిహెచ్ సమత మాట్లాడుతూ బాలలకి ఎటువంటి ఇబ్బంది కలిగిన 1098 కి కాల్ చేయాలని ఏదైనా సమస్య వస్తే 112 కాల్ చేయాలని మరియు బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని పాజిటివ్ థింకింగ్ గురించి బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి బాల్య వివాహం వల్ల కలుగు నష్టాలు గురించి నష్టాలు గురించి మరియు బాలలపై జరిగే వేధింపులు గురించి బాలనుకున్న హక్కుల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం నుండి సిహెచ్ సమత సుమ మరియు మహిళ పోలీస్ విభాగం నుండి ఏఎస్ఐ సతీష్ బాబు స్కూల్ హెచ్ఎం మరియు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించారు.



పిల్లలతో ప్రతిజ్ఞ చేయించిన దృశ్యం

## వాజ్‌పేయికి నివాళులు

*జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్ ..*

**ఉదయగిరి, డిసెంబర్ 15 :**
ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ సోమవారం నాడు నెల్లూరు నగరంలోని హరినాధపురం ముత్తుకూరు గేటు వద్ద మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పాయ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. తాను 2001వ సంవత్సరంలో నెల్లూరు జడ్పీ చైర్మన్ ఉన్న సమయంలో ఢిల్లీలో తల్కాతోర స్టేడియంలో జరిగిన పంచాయతీరాజ్ సమ్మేళనంలో ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు , మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తో కలిసి అనాటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి కలసి స్థానిక సంస్థల సమస్యలను తెలియజేయడం జరిగింది అని అన్నారు. అంతేకాకుండా ఆనాడు జడ్పీ చైర్మన్ గా సేవలందిస్తున్నప్పుడు నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి సారథ్యంలో మాజీ ఉపరాష్ట్రపతి, ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి ముప్పవరపు వెంకయ్య నాయుడు సహకారంతో నెల్లూరు జిల్లా పరిషత్ కు 25 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆ నిధులతో జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలకు ఎంతగానో సేవ చేసేందుకు ఆనాడు సహాయ సహకారాలు అందించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈరోజు జరిగిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తాను కూడా పాలుపంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆనాడు ఆయన చేపట్టిన సంస్కరణలు దేశంలో ఎందరికో ఆదర్శంగా నిలిచాయని అటువంటి గొప్ప నాయకుడు గురించి తెలుసుకోవటం ప్రజలకు ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. నాడు ఎన్ డి ఏ సారథ్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్వే గంగా అభివృద్ధి చెందిందని ఆ యొక్క ఫలితాలు నేడు తెలంగాణ ప్రభుత్వం అనుభవిస్తుందని గుర్తు చేశారు. దేశ ప్రజలకు సుపరి పరిపాలన అందించినటువంటి ఏకైక నాయకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి అని కొనియాడారు. అలాగే నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ సర్ వేగంగా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని 2047 నాటికి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారాయణ చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో వాజ్‌పేయి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్

# ఆధునిక భారత అభివృద్ధి ప్రదాత వాజ్ పేయి

### నెల్లూరులో వాజ్ పేయి విగ్రహావిష్కరణ.. వేమిరెడ్డి దంపతులు..

**నెల్లూరు, డిసెంబర్ 15:**
మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ?అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడి.భారత రాజకీయాలలో సుపరిపాలనకు, అభివృద్ధికి చిరునామాలుగా నిలిచిన మహా నాయకులన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ఆయన అటల్-మోడి సుపరిపాలన బస్సు యాత్ర పాటు నెల్లూరు నగరం ముత్తుకూరు బస్ స్టాండ్ వద్ద జరిగిన అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో మాట్లాడుతూ 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు.మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని దేశ వ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించడం శుభపరిణామం అన్నారు. అప్పట్లో ప్రధానిగా వాజ్ పేయి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కాంబినేషన్ ను తలపిస్తూ నేడు నరేంద్ర మోడి, చంద్రబాబుల సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. 18 ఏళ్ళ వయసులో క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా రాజకీయాల్లోనికి వచ్చిన వాజ్ పేయి 11 సార్లు ఎంపిగా 3 సార్లు ప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. ప్రతిష్టాత్మక స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ.కోల్ కత్తా. చెన్నై మరియు ముంబాయి నగరాలకు రోడ్ కనెక్టివిటీ ఏర్పాటు చేసిన ఘనత వాజ్ పేయి గారిదేనన్నారు. వాజ్ పేయి నిరాటంకంగా మారు పేరని ప్రధాని హోదాలో వుంటూ అప్పట్లో ఎన్డీఏ ఛైర్మెన్ గా సలహాలు. సంప్రదింపులు చేసేవారని



అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహావిష్కరణ చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

చంద్రబాబు నాయుడు తరచూ చెప్పే మాటలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పరిపాలన దక్షతకు మారుపేరైన మహానాయకులు మాజీ అటల్ బిహారి వాజ్ పేయి, ప్రధాని నరేంద్ర మోడిల పేరిట తలపెట్టిన అటల్-మోడి సుపరిపాలన బస్సు యాత్రలో చాలా సంతోషంగా వుందన్నారు. భారతరత్న మాజీ ప్రధాని వాజ్ పేయిని ప్రధానమంత్రి చేయాలన్న ఏకైక లక్ష్యంతో నాడు చంద్రబాబు నాయుడు ఎన్డిఎ ఛైర్మన్ హోదాలో జాతీయ స్థాయిలో ప్రతి పక్షాలను ఏకం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు. స్వర్గీయ ?అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీల మధ్య ఐక్యతకు "అటల్-మోడి సుపరిపాలన బస్సు యాత్ర" దోహదపడుతుందన్నారు.అటల్ బిహారీ వాజ్‌పేయి స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ వ్యాప్తంగా పేదలకు పక్కా ఇళ్ళు కట్టించే ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన ఆరోగ్య రంగానికి సంబంధించి ఆయుష్మాన్ భారత్, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో భారతదేశం "వికసిత భారత్" లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని కూటమి పార్టీ నాయకులు "అటల్-మోడి సుపరిపాలన బస్సు యాత్ర"లో పాల్గొని మహానాయకులైన స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి గారికి ఘన నివాళులు అర్పించ వలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్.దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, బిజెపి రాష్ట అధ్యక్షులు మాధవ్, జిల్లాకు చెందిన ఎంపి, ఎమ్మెల్యేలు,జిల్లాకు చెంది బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

# మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..

**నెల్లూరు, డిసెంబర్ 15 :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిబంధనలకు లోబడుతూనే మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ విజయ్ కుమార్, డిపిఓ వసుమతి జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి తదితరులు అర్జీలు స్వీకరించారు.

***అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి..***

తొలుత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇతర అధికారులతో కలసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి అసలైన నిర్వచనం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వారి జీవితమని అన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొనటమే కాకుండా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అద్యుడైన అమరజీవి జీవితాన్ని నేటి యువత తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు.

***పిజి ఆంఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత చూపాలి.***

జిల్లా నలుమూలల నుండి వారి సమస్యల పరిష్కారం కొరకు ఎంతో వ్యయ ప్రయాసల కొనర్చి అర్జీదారులు వస్తుంటారని, అటువంటి వారి సమస్యల పట్ల నిబంధనలు పాటిస్తూనే మానవత్వంతో కూడిన నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చడం పై వివిధ ప్రజా సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అందించిన వినతిపత్రం ను ప్రభుత్వానికి అందచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

# వాజ్‌పేయి ఆశయాలే నేటి అభివృద్ధికి పునాది

### మోడీ - చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి .. మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ.. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి, డిసెంబర్ 15 :**
అటల్-మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా నెల్లూరు జిల్లా హరినాధపురం, ముత్తుకూరు గేట్ వద్ద నిర్వహించిన మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ విశిష్ట కార్యక్రమంలో మంత్రులు, కూటమి నాయకులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. దేశానికి అపూర్వ సేవలు అందించినటువంటి మహనీయుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణంగా, అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ వాజ్‌పేయి సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి దేశ ప్రధాని స్థాయికి చేరుకున్న అసాధారణ నాయకుడని కొనియాడారు. ఆయన నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని, ముఖ్యంగా మౌలిక వసతులు,జాతీయ రహదారులు, సమాచార వ్యవస్థలు, విదేశాంగ విధానాల్లో వాజ్‌పేయి పాత్ర మరువలేనిదని అన్నారు. అలాగే ఆనాడు వాజ్‌పేయి, చంద్రబాబు నాయుడు కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. నేడు అదే స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని తెలిపారు. ఈ నెల 25న అమరావతిలో భారతరత్న వాజ్‌పేయి భారీ విగ్రహ ఆవిష్కరణ జరగనుందని,ఆ చారిత్రక సభను కూడా అందరూ కలిసి దిగ్విజయంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మోడీ, చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి నాయకులందరూ సమన్వయంతో కష్టపడి పని చేస్తామని,రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావడం తమకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష స్పష్టం చేశారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేష్



వాజ్‌పేయి విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే సురేష్

## నూతన ఇంటి దరఖాస్తులపరిశీలన

*యువ నేత మారినేని ..*

**ఉదయగిరి(వరికుంటపాడు,), డిసెంబర్ 15 :**
వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో సోమవారం నాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుదీర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న నూతన ఇంటి దరఖాస్తు పరిశీలన కార్యక్రమంలో యువనేత మారినేని రామకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో మొత్తం 50 పైచిలుకు నూతన అప్లికేషన్లు రాగా అందులో సుమారు 28 అప్లికేషన్లు పునః పరిశీలన రావడంతో స్థానిక ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి లబ్ధిదారులు దగ్గరికి వెళ్లి పరిశీలించి నూతన గృహ మంజూరు యాప్ లో లబ్ధిదారుల యొక్క స్థలం నమోదు చేయడం జరిగింది. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల వద్దకు నేరుగా వెళ్లి దగ్గరుండి పరిశీలించడం జరిగిందని ఈ సందర్భంగా యువనేత మారినేని రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారధ్యంలో నూతన గృహ దరఖాస్తులు గ్రామ ప్రజలు నమోదు చేసుకున్నారని తెలిపారు. చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు పూర్తిస్థాయి జియో టాక్ నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేతృత్వంలో లబ్ధిదారులకు త్వరలోనే నూతన ఇల్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ మల్లంపాటి కొండప నాయుడు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఇంటి స్థలాలను పరిశీలిస్తున్న యువ నేత మారినేని రామకృష్ణ



నూతన ఇంటి స్థలాలను పరిశీలిస్తున్న యువ నేత మారినేని



మావులూరుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకటేశ్వర్లు

## మావులూరుకు శుభాకాంక్షలు తెలిపిన తంబు వెంకటేశ్వర్లు

**ఇందుకూరుపేట, డిసెంబర్ 15:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. గంగపట్నం గ్రామం బిట్-2 పల్లిపాలెం గ్రామం వైసిపి నాయకుడు తంబు వెంకటేశ్వర్లు ఆయనకు పూలకుండీ అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



మావులూరును కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన దృశ్యం

## మావులూరుకు శుభాకాంక్షలు

*ఎంపీటీసీ స్వర్ణ శ్రీనివాసులు రెడ్డి,*


**ఇందుకూరుపేట, డిసెంబర్ 15:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కొరుటూరు ఎంపీటీసీ స్వర్ణ శ్రీనివాసులు రెడ్డి, ఇందుకూరుపేట మండల ఇంటిలెక్చువల్ ఫోర్ అధ్యక్షులు,పట్నం పృథ్వి కుమార్ రెడ్డి, ఇందుకూరుపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ మోవిడి సురేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.



మావులూరును సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## మావులూరుకు శుభాకాంక్షలు

**ఇందుకూరుపేట, డిసెంబర్ 15:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. మైపాడు గ్రామ యువనాయకుడు యల్లంగారి లక్ష్మయ్య , వై.యస్.ఆర్.సి.పి ట్రేడ్ యూనియన్ ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు పామంజి కల్యాణచక్రవర్తి, కోవూరు అసెంబ్లీ వాలంటీర్స్ వింగ్ ప్రెసిడెంట్ ఊటుకూరు మల్లికార్జునయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.



మావులూరును సత్కరించిన కుడితి పాలెం నాయకులు

## మావులూరికి శుభాకాంక్షలు

*కుడితి పాలెం నాయకులు..*

**ఇందుకూరుపేట, డిసెంబర్ 15:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్, మెట్ట వెంకటరామిరెడ్డి, సిగినం రవి, గొల్లపోతు నారాయణ, దేవిరెడ్డి భాను రెడ్డి తదితరులు శ్రీనివాసులు రెడ్డి స్వగృహంలో ఆయనను కలిసి , శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



10వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు అందించిన తాడిపత్రి జువెలర్స్ యజమాని టంకుటూరి కృష్ణ మోహన్

## విద్యార్థులకు ఐకాన్ కంపెనీ మోడల్ పేపర్ల పంపిణీ

**యాడికి, డిసెంబర్ 15 :**
యాడికి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నూరు మంది విద్యార్థులకు ఐకాన్ కంపెనీ రూపొందించిన మోడల్ పేపర్స్‌ను సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు విన్నపం మేరకు తాడిపత్రి టంగుటూరి జువెలర్స్ యజమాని టంగుటూరి కృష్ణమోహన్ 40 వేల రూపాయల విలువ చేసే పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కృష్ణమోహన్ తెలియజేయడమైనది. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పిల్లలు తెలియజేయడమైన ది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది దాతను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సీతారామాంజనేయులు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయం ముందర నిరసన తెలుపుతున్న ఎస్సీలు

## ఎస్సీల భూములను ధారాదత్తం చేస్తున్న అధికారిపై చర్య తీసుకోండి

**జిల్లా అధికారులకు ఫిర్యాదు...**

**యాడికి, డిసెంబర్ 15 :**
యాడికి మండలంలో ఎస్సీల భూములను అగ్రవర్ణాలకు ధారాదత్తం చేస్తున్న యాడికి మండల తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు ఎస్సీలు వినతి పత్రం సమర్పించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్సి ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. కిషోర్, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అనంతపురం జిల్లా అధ్యక్షులు వీర నాగరాజు ,ఎస్సీ ఆర్మీ అనంతపురం జిల్లా అధ్యక్షులు నరేంద్ర, ఎస్సీ ఆర్మీ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు యాడికి మండలం అధ్యక్షులు కంబగిరి రాముడు, కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందర నిరసన తెలిపారు.



పంచముఖ ఆంజనేయస్వామి

## పంచముఖ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం

**యాడికి, డిసెంబర్ 15 :**
యాడికి కమలపాడు రోడ్డు వెంగమ నాయుడు కాలనీ లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి సోమవారం.వార్షికోత్సవం శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్ణయించారు సోమవారం ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం చేసి వివి ద పూలమాలలతో అలంకరించారు అర్చన చేసి హారతులు సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించి టెంకాయలు సమర్పించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు ను.అందజేశారు సాయంత్రం భజన కార్యక్రమం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చింత గంగరాజు పురుషోత్త ఆచారి.గిరి లక్ష్మీనారాయణ.రాము. నరేంద్ర.రామాంజనేయులు రెడ్డి.చైతన్య. యాగంటి రామయ్య ఆచారి. కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.



పంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



బెళుగుప్ప కేజీబీవీ విద్యాలయంలో కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ మహిళా ఉపాధ్యాయునుల త్రోబాల్ క్రీడా పోటీల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెద్దన్న , టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున

# ఉపాధ్యాయినుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే పోటీలు

**ఉపాధ్యాయినులకు అండగా కూటమి ప్రభుత్వం..**
**జిల్లాస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన డి.హీరేహాల ఉపాధ్యాయినుల జట్టు..**
**ఎంపీపీ పెద్దన్న..**
**టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున..**

**బెళుగుప్ప, డిసెంబర్ 15:**
ఉపాధ్యాయినుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ప్రభుత్వం పోటీలు నిర్వహిస్తోందని ఎంపీపీ పెద్దన్న, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం బెళుగుప్ప కేజీబీవీ విద్యాలయంలో కళ్యాణదుర్గం డివిజనల్ మహిళ ఉపాధ్యాయినిల త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ త్రోబాల్ టోర్నమెంట్ కు రాయదుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గం మరియు బెళుగుప్ప మండలం ల నుండి7 మండలాలు పాల్గొన్నాయి. ఈ త్రోబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పెద్దన్న,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, కేజీబీవీ ప్రిన్సిపల్ నాగరత్నబాయి, కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పిడి సుగుణమ్మ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో కేజీబీవీ విద్యాలయంతో పాటు కళాశాలను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు వారిలో ఉండే క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయునులకు పోటీలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్నటువంటి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



జిల్లాస్థాయి ఉపాధ్యాయినుల త్రోబాల్ పోటీలకు ఎంపికైన డి.హీరేహాల్ మండలం జట్టు

ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ మానసికంగా తీవ్ర ఒత్తిడికి లోనైన ఉపాధ్యాయునులకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు.
అనంతరం హోరా హోరీగా జరిగిన త్రోబాల్ పోటీలలో ఫైనల్స్ కు డి.హీరేహాల్, బ్రహ్మసముద్రం మండలాలు చేరాయి. చివరిగా ఫైనల్ లో డి.హీరేహాల్ బ్రహ్మసముద్రం మండలాల ఉపాధ్యాయునిల మధ్య జరిగిన ఫైనల్స్‌లో 21-14,16-21,21-13 తేడాతో డి. హీరేహాల్ మండలం జట్టు విజయం సాధించి జిల్లాస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికయింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, కేజీబీవీ ప్రిన్సిపల్ నాగరత్నబాయి, సన్ రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ మారెన్న, కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పిడి సుగుణమ్మ,మురళి, భోగేశ్, పిఇటి అనిత, పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం డివిజనల్ మహిళా ఉపాధ్యాయినుల త్రోబాల్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పెద్దన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ పెద్దన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున తదితరులు

# క్రీడలతోనే మానసిక ఒత్తిడి దూరం

**హోరా హోరీగా సాగిన సెమీ ఫైనల్ క్రికెట్ పోటీలు..**
**నేడు కనేకల్, బ్రహ్మసముద్రం జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్...**
**టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..**
**ఎంపీపీ పెద్దన్న...**

**బెళుగుప్ప డిసెంబర్ 15:**
ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధనలు చేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకే ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తోందని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న పేర్కొన్నారు. సోమవారం బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి గ్రామం క్రీడా మైదానంలో డివిజనల్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం డివిజనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలలో భాగంగా సెమీఫైనల్ క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న, కనేకల్ ఎంఈఓ 2 ఉమాశంకర్, ప్రధానోపాధ్యాయులు శంకరన్న, సన్ రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ మారెన్న, టీడీపీ నాయకులు యర్రగుడి ఎర్రిస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మొదటి సెమీఫైనల్ లో కనేకల్, రాయదుర్గం మండలాల క్రీడాకారులు, మధ్యాహ్నం జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచ్ లో కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల క్రీడాకారులు తలపడ్డారు. సెమీఫైనల్ ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా స్ఫూర్తితో ఇరుజట్లు గెలుపోటములను సమానంగా తీసుకొని స్నేహపూర్వకంగా మెలగాలని తెలియజేశారు. మొదటి సెమీఫైనల్ మ్యాచ్ రాయదుర్గం, కనేకల్ మండలాల మధ్య జరిగిన పోటీలో ముందుగా బ్యాటింగ్ చేపట్టిన కనేకల్ మండలం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 150 పరుగులు చేశారు. కనేకల్ జట్టులో అత్యధికంగా రామాంజనేయులు 64 రన్ లు సాధించారు. తరువాత బ్యాటింగ్ చేపట్టిన రాయదుర్గం మండలం జట్టు 87 పరుగులకు ఆల్‌ఔట్ అయ్యారు. కనేకల్ మండలం జట్టు 63 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండవ సెమీఫైనల్స్ మ్యాచ్ బ్రహ్మసముద్రం మండలం మరియు కుందుర్పి మండలాల మధ్య జరిగిన ఈ పోటీలో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన బ్రహ్మసముద్రం మండలం నిర్ణీత 15 ఓవర్లలో 146 పరుగులు సాధించింది. బ్రహ్మసముద్రం మండలం తరపున అత్యధిక పరుగులను హుస్సేన్ 53 పరుగులు సాధించాడు. తరువాత బ్యాటింగ్ చేపట్టిన కుందుర్పి మండలం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 102 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. 44 పరుగుల తేడాతో బ్రహ్మసముద్రం మండలం విజయం సాధించింది. రేపు కనేకల్ మండలం, బ్రహ్మసముద్రం మండలాల మధ్య ఫైనల్ పోటీ ఉదయం 9:30 గంటలకు ఎర్రగుడి క్రీడా మైదానం నందు జరుగుతాయని కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న, కనేకల్ ఎంఈఓ 2 ఉమా శంకర్, ప్రధానోపాధ్యాయులు శంకరన్న,సన్ రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ మారెన్న, కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్,పిడి గోపాల్ రెడ్డి టీడీపీ నాయకులు ఎర్రి స్వామి,పీడీ లు కోటప్ప, గంగాధర్, సిద్ధన్న, తదితరులు పాల్గొన్నారు.



హోరా హోరీగా సాగిన బ్రహ్మసముద్రం, కుందుర్పి మండలాల రెండో సెమీ ఫైనల్ మ్యాచ్



క్రీడాకారులతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఎంపీపీ పెద్దన్న తదితరులు. క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కనేకల్ ఎంఈఓ -2 ఉమాశంకర్, సన్ రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ మారెన్న, పిడి గోపాల్ రెడ్డి



జాతీయ నేతల వర్ధంతి నిర్వహిస్తున్న పెన్షనర్స్

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి

**గుత్తి, డిసెంబర్ 15:**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి, అమరజీవి పొట్టిశ్రీరాములు 73వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటా లకు కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ,ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు .వీరు ఉప్పు సత్యా గ్రహం ,క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొడం వల్ల మూడు సార్లు జైలు కు పోయారు.58 రోజులు ఒక మనిషి ఆహారం తీసుకోకుండా దీక్ష చేస్తుంటే ఎవరికీ జాలి, దయ,కలగలేదు.టంగుటూరు ప్రకాశం పంతులు మద్దతు ప్రకటించారు. భారత దేశపు ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ .ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధునిగా కాకుండా స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు భారత దేశంలో విలీనం కావడానికి గట్టిగా కృషి చేశారు. బ్రిటిష్ వారిపై వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమం లోనే కాకుండా దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘీక ఉద్యమాలను చేపట్టారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, దేవదాస్,నారాయణ శెట్టి, శామ్యూల్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దవడుగూరు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ రైతు సంఘం నాయకులు వెంకట్రాముడు యాదవ్

## పంటలకు గిట్టుబాటుధర అందించి రైతులను ఆదుకోవాలి

**సిపిఐ రైతు సంఘం నాయకులు..**

**యాడికి, డిసెంబర్ 15 :**
సీపీఐ రైతుసంఘం అధ్వర్యంలో పెద్దవడుగూరు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ సీనీయర్ నాయకులు వై సూర్యనారాయణరెడ్డి, నారాయణ, వెంకటరాముడుయాదవ్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా పత్తి, వేరుశనగ, మొక్కజోన్న తదితర పంటలు రైతులు సాగు చేశారని, పంటకాలం పూర్తిఅయి కోతలు జరుగుతున్నాయన్నారు. అయినా గిట్టుబాటు ధర రైతులకు అందలేదన్నారు. వేరుశనగ సాగుకు రు. 35 వేలు నుండి రూ. 40 వేలు వరకు పెట్టుబడి పెడితే కేవలం ఎకరాకు రెండు, మూడు బస్తాలు దిగుబడి వచ్చిందన్నారు. క్వింటాలు వేరుశనగ ధర రు. 5 వేలు నుండి రూ.6 వేలు వరకు అడుగుతున్నారన్నారు. మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35,000 రూపాయలు సాగు ఖర్చులు అవుతున్నాయి. నెల కిందట రూ. 2, 300 ఉన్న మొక్కజొన్న క్వింటాలు ధర ఈరోజు రు.1700కు పడిపోయిందన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. వ్యాపారస్తులు నగదు చెల్లించకుండా రెండు మూడు నెలలు తర్వాత డబ్బులు ఇస్తామంటున్నారన్నారు. రైతుల నుండి ప్రయివేటు వ్యాపారస్తులు కోనుగోలుచేస్తున్నారు. రేట్లుతగ్గిస్తున్నారు. కనుక క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేసినప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది. సాగుఖర్చులు అధిక మై దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల బాట పడుతున్నారు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతు వద్ద ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకుప్రభుత్వము గిట్టుబాటు ధర కల్పించాలని ,కేంద్రరాష్ట ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఎం, కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, హుస్సేన్ పీరా, రంగస్వామి, సుధాకరగౌడు, రవిప్రసాద్ ,రామాంజినేయులు, నారాయణస్వామి, పెద్దనాగేంద్ర, రఘురామయ్య, శ్రీనివాసులరెడ్డి, కిరణ్ కూమార్, వేణుగోపాల్, వీరాంజినేయులు పాల్గొన్నారు.

## 21న పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

**వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషి..**

**బెళుగుప్ప, డిసెంబర్ 15:**
దేశవ్యాప్తంగా ఈనెల 21న జరిగి పల్స్ పోలియో కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకుల సమన్వయంతో విజయవంతం చేద్దామని వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషి పేర్కొన్నారు. సోమవారం బెళుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో వ్యాక్సినేటర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. మొదట ఇటీవలే మృతి చెందిన మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి కి నివాళులు అర్పిస్తూ, మౌనం పాటించారు. అనంతరం ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 0-5 వయసు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి, పోలియో మహమ్మారి నుంచి కాపాడుదామని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈనెల డిసెంబర్ 21వ తేదీ ఆదివారం ఉదయం నుంచి మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కేంద్రాల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. కావున ఆయా గ్రామాలలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, వైద్య సిబ్బందితో సమన్వయం చేస్తూ చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి విజయవంతం చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీపీ పెద్దన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, పీహెచ్‌ఎన్ పద్మావతి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, యమ్ యల్ హెచ్ పి ఎస్, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెద్దన్న



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి వినత పత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

## జగనన్న కాలనీలో ఇంటి స్థలాల లబ్దిదారుల జాబితా ఇవ్వండి

**సిపిఐ నాయకుల వినతిపత్రం..**

**యాడికి, డిసెంబర్ 15 :**
యాడికి మండల కేంద్రంలోని పిన్నేపల్లి రోడ్డులో అలాగే చందన రోడ్డులో ఉన్న జగనన్న కాలనీ లో లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఇంటి స్థలాలకు సంబంధించిన వాటి పేర్ల లిస్టు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు బండారు రాఘవ. శివన్న. వడ్డే రాముడు. రసూల్ తదితర నాయకులు తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం పిన్నేపల్లి రోడ్డు. చందన రోడ్డులో ఇంటి స్థలాలు మంజూరు చేసి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేసి పత్రాలు అందించారు వారికి ఇచ్చిన పేర్ల లిస్టు సంబంధించిన లిస్టు ఇవ్వాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డికి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డే రాముడు. బండారు రాఘవ. వసూల్. గరిడి శివన్న. తదితర సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయి అఖండ-2

**కుటుంబ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**అనంతపురం రూరల్, డిసెంబర్ 15 :**
అఖండ-2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉందని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ-2 సినిమా వీక్షించారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అభిమానుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయపాటి తీశారన్నారు. అఖండ-1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటుందో చూపించారన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి అంగన్వాడీల సమస్యలు

**ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**అనంతపురం రూరల్, డిసెంబర్ 15 :**
అంగన్వాడీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ పరిధిలోని 179 మంది అంగన్వాడీలకు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఇదే కార్యక్రమంలో 15మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అలాగే బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే 16 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ కు మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరణ అనుమతులు రాగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా అంగన్వాడీలు కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే సునీతకు వినతి పత్రం అందజేసారు. అంగన్వాడి టీచర్లకు ప్రస్తుతం 11వేల 5వందల రూపాయలు జీతం ఇస్తున్నారని.. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అలాగే తమకు మిగిలిన మహిళలతో సమానంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రస్తుతం అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన సెల్ ఫోన్ లో కేవలం శాఖపరమైన యాప్స్ మాత్రమే కాకుండా అన్ని యాప్స్ ఓపెన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. వీటిన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత మెరుగ్గా పని చేసేందుకు ఈ సెల్ ఫోన్లు అందజేసినట్టు చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.దితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో వీటిని అందజేస్తున్నట్టు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలతో పాటు ఉద్యోగులు ఎవరూ ఇబ్బందులు పడుకుండా ప్రభుత్వం పని చేసిందన్నారు. అప్పట్లో4వేల 500రూపాయలు ఉన్న వేతనాన్ని 11వేల 5వందలకు పెంచింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నాలు చేస్తే.. వారిపై ఉక్కుపాదం మోపాలని చూశారన్నారు. కనీసం వారు టెంట్లు వేసుకునేందుకు అవకాశం లేకుండా తాగునీరు కూడా లేకుండా చేశారన్నారు. ఆ సమయంలో అంగన్వాడీలు భిక్షాటన చేసిన విషయాన్ని కూడా నేను మర్చిపోలేదన్నారు. మీకు ఆ రోజు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం మీ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామి ఇచ్చారు. గ్రామాల్లో బాల్య వివాహాల జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కన్నబిడ్డల కంటే ఎక్కువగా మీరు పిల్లల్ని చూసుకుంటున్నారని.. అయితే వారికి అందించే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అంతకముందు రాప్తాడు మండలంలోని 9పాఠశాలల విద్యార్థులకు ఎస్.ఎస్.సి యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా మొత్తం 377 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షల చక్కటి ప్రణాళిక ముందుకెళ్లాలని... ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.







అనంతపురం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

# అనంతలో కదం తొక్కిన వైసిపి శ్రేణులు

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతలో భారీ బైక్ ర్యాలీ..**
**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించిన వైసీపీ శ్రేణులు..**
**వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వరకు ర్యాలీ..**
**కేంద్ర కార్యాలయానికి 4,55,840 సంతకాల ప్రతుల ప్రత్యేక వాహనం తరలింపు ..**
**యాడికి మండలం నుండి భారీగా తరలిన వైసిపి నాయకులు కార్యకర్తలు..**

**, డిసెంబర్ 15 :**
ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన బైక్ ర్యాలీకి తాడిపత్రి నియోజవర్గం సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండలం నుండి వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేకంగా 'అనంత' కదంతొక్కింది. వేలాది బైక్‌లతో నగరంలో ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారి పొడవునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తించారు. నగరమంతా వైసీపీ జెండాలు రెపరెపలాడాయి. పాతూరులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం చేరుకున్నాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను చూసైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్‌పరం చేస్తూ తన బినామీలకు కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 26 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెడుతున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. యాడికి మండలం నుండి అనంతపురంకు బైక్ ర్యాలీకి వెళ్ళిన వైసీపీ నాయకులు మండల కన్వీనర్ సంజీవ రాయుడు. బొంబాయి రమేష్ నాయుడు. వెంకట్రామిరెడ్డి. బ్రహ్మానందరెడ్డి. కాసా చంద్రమోహన్. తలారి నాగేష్. పేరం వెంకటరామిరెడ్డి. రాజు రామ్మోహన్. ఉపేంద్ర గౌడ్. మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వెళ్లారు.



అనంతలో వైకాపా శ్రేణుల సమరోత్సాహం



అనంతపురం బైక్ ర్యాలీకి మద్దతుగా యాడికి మండలం నుండి వైసీపీ నాయకులు తరలి వెళ్లిన దృశ్యం. బైక్‌పై వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఎమ్మిగనూరు 15**
ఎమ్మిగనూరు పట్టణంలోని శివ కాంప్లెక్స్ వెనక ఉన్నటువంటి అర్ కె కంటి వైద్యశాల 20 వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్. హేమంత్ కుమార్. టీ అనురాధ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కింద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా. రాజేంద్రప్రసాద్ . కమలమ్మ రమాకాంత్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు హక్కు . ఆనందరావు పాలొగొన్నారు ఈ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది.ఈ శిబిరానికి దాదాపు 83 మంది కి పైగానే రోగులకు కంటి పరీక్షలు చేశారు వారికి ముందు లు అన్నీ ఉచితంగానే అందజేశారు సందర్భంగా డాక్టర్. హేమంత్ మాట్లాడుతూ కంటి హాస్పిటల్ కు ఏర్పాటు చేసిన 20 సంవత్సర కాలంలోని మంచి ఆదరణ లభించింది అని సేవా దృక్పథంతో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి వివిధ రకాల టెస్టులను ఉచితంగానే నిర్వహిస్తమని ఆసుపత్రి ద్వారా మరింత సేవలందించేందుకు ప్రయత్నిస్తామన్నారు తెలిపారు .ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు హేమంత్ కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు హేమంత్ కుమార్

## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజలు

**శ్రీశైలం, డిసెంబర్ 15:**
లోక కల్యాణార్థం శ్రీశైలంలోని పంచమఠాలలో సోమవారం ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించారు. ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో పూజాదికాలు జరిపించారు. విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు అర్చక స్వాములు మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించారు. శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా దేవస్థానం వారు చేయించారు ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపిస్తున్నామని కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు తెలిపారు.



శివయ్యకు పూజలు చేసిన దృశ్యం



శ్రీశైలంలోని పంచ మఠాలలో పూజలు చేస్తున్న అర్చక స్వాములు

# ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ




మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్టబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# చిత్ర కొత్త తెలుగు పాట



శతమానంభవతి ఫేమ్ సతీశ్ వేగేశ్న స్వీయ దర్శకత్వంలో శతమానం భవతి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం కథాకేళి . యశ్విన్ వేగేశ్న, ఈషారెబ్బా లీడ్ రోల్స్ లో నటించారు. హర్రర్ నేపథ్యంలో 1980లలో జరిగే కథగా రూపొందిన ఈ చిత్రం రెండేండ్ల క్రితమే షూటింగ్ పూర్తి చేసుకోగా ఇప్పుడు విడుదలకు ముస్తాబవుతోంది.ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ ఇటీవల విడుదల చేసిన పాటలు మంచి ఆదరణను దక్కించుకోగా తాజాగా.. కొత్తగా.. ఓ రెండు తారలే అంటూ సాగే సోల్ ఫుల్ మెలోడీ సాంగ్‌ను విడుదల చేశారు. ఎస్కే బాలచంద్రన్ సంగీతం అందించిన ఈ పాటకు శ్రీమణి సాహిత్రం అందించగా లెజెండ్ సింగర్ చిత్ర చాలా రోజుల తర్వాత తెలుగులో ఈ పాట పాడడం విశేషం.చిత్రయూనిట్ సోమవారం ఈ పాటను సోషల్ మీడియా ద్వారా విడుదల చేసింది. కాగా పాట వింటున్నంత సేపు హాయిగా ఉండి చాలా రోజుల నుంచి మనం మిస్ అయిన మ్యాజిక్‌ను తిరిగి పొందిన ఫీల్ వచ్చినట్లు అద్భుతంగా ఉంది. ఈ పాట అజయ్ అనన్య లపై చిత్రీకరించారు. ఇంకా ఈ చిత్రంలో బాలాదిత్య, అనన్య నాగళ్ల, పూజిత పొన్నాడ , నందినీ రాయ్, పూజా ఘవేరి, అజయ్ కుమార్, భాను శ్రీ, రచ్చ రవి కీలక పాత్రల్లో నటించారు.

# 552 కోట్లు వసూలు చేసిన ధురంధర్




కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.





# లవన్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా

తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్టిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.

# బాలీవుడ్ వైపు కాంతారా కాంత చూపు

కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది.
హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.